ముందుకు సాగని పనులు

- అభివృద్ధిలో వెనుకడుగు
- నిధుల కొరతతో నిలిచిన భవన నిర్మాణాలు
- చొరవ చూపని ప్రజాప్రతినిధులు



అర్ధంతరంగా నిలిచిన గ్రంథాలయ భవనం పనులు

మెట్‌పల్లి: మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు ఆశించిన రీతిలో ముందుకు సాగడం లేదు. నిధులు సరిపోవడం లేదని, చేసిన పనులకు బిల్లులు మంజూరు కావడం లేదనే కారణాలతో కాంట్రాక్టర్లు పనులను అర్ధంతరంగా ఆపేస్తున్నారు. ఫలితంగా పట్టణ అభివృద్ధి ఆగిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించే విషయంలో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు చొరవ తీసుకోవడం లేదు. అనేక ఏళ్లుగా పరిస్థితి ఇలాగే ఉండడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మూడేళ్ల క్రితం గ్రంథాలయ భవన పనులు..

- పట్టణంలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది.
- దానిస్థానంలో మూడేళ్ల క్రితం రూ.40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.
- ఈ నిధులు వెచ్చించి స్లాబు వరకు పనులు పూర్తిచేశారు.
- మిగతా పనులు పూర్తిచేయాలంటే మరో రూ.60లక్షలు అవసరమని అధికారులు చెబుతున్నారు.
- నిధుల కేటాయింపుల్లో జాప్యం జరుగుతుండడంతో పనులు ముందుకు సాగడం లేదు.
- ప్రస్తుతం గ్రంథాలయాన్ని పాత మండల పరిషత్ కార్యాలయ భవనంలో నిర్వహిస్తున్నారు.
- ఇరుకు గదులు, వసతుల కొరతతో పాఠకులు, సిబ్బంది ఇబ్బంది పడతున్నారు.
- కొత్త భవన నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలిగే అవకాశం ఉంది.
- అయినా నిధుల కొరత వేధిస్తూనే ఉంది.

కళాశాల భవనం పనులు సైతం..

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణం ఏళ్లుగా సా..గుతూనే ఉంది. కళాశాల పాత భవనం గదులు ధ్వంసం కావడంతో నాలుగేళ్ల కిత్రం కొత్త భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.60కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. నిధుల సమస్యతోనే పనులు పూర్తికాలేదని తెలిసింది. కొత్త భవనం అందుబాటులోకి రాకపోవడంతో గత్యంతరం లేక తరగతులను శిథిలావస్థలోని గదుల్లోనే నిర్వహిస్తున్నారు.

మినీ ట్యాంక్‌బండ్ పనులు అంతే..

పట్టణ శివారులోని పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా రూపుదిద్దడానికి రెండేళ్ల క్రితం పనులు మొదలుపెట్టారు. నిధుల సమస్యతో కాంట్రాక్టర్ పనులను అర్ధంతరంగా నిలిపివేసినట్లు సమాచారం. పెండింగ్ పనులను పూర్తిచేయడానికి అధికారులు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఇంకా నిధులు మంజూరు కాలేదని తెలిసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పెండింగ్ పనులను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

టెండర్ ఆహ్వానించాం

గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేయడానికి రూ.60లక్షలతో టెండర్లు ఆహ్వానించాం. మొదటిసారి కాంట్రాక్టర్లు ఎవరూ రాలేదు. తొందరలోనే మరోసారి టెండర్లు పిలుస్తాం. ఈ ప్రక్రియ పూర్తికాగానే పనులను మొదలుపెడతాం. మిగతా పనులనూ వేగవంతం చేయిస్తాం. – అరుణ్‌కుమార్, ఏఈ

సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ఆరా



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

సారంగాపూర్: 'మీరు–నేను' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ బీర్‌పూర్‌లో పల్లె నిద్ర నిర్వహించిన అనంతరం బుధవారం ఉదయం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వం ద్వారా గొర్రెలు పొందిన లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. అక్కడ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీని పరిశీలించారు. కటింగ్‌షాప్‌లో షాప్ యజమానితో ప్రభుత్వం ద్వారా షాప్‌నకు ఉచిత విద్యుత్ అందుతుందా అన్ని ప్రశ్నించారు. పింఛన్ అందుతోందా అని పలువురు వృద్ధులు, ఇతర మహిళలు, ఒంటరి మహిళలను అడిగారు. అనంతరం రేకులపల్లి, రంగసాగర్ గ్రామాల్లో రూ.10లక్షల చొప్పున ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్లకు భూమిపూజ చేశారు. కేడీసీసీ బ్యాంక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప, ఎలగందుల లక్ష్మి, బోడ స్వప్న, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, రామకిష్టు గంగాధర్ ఉన్నారు.

దళితబంధు పథకం దేశానికే ఆదర్శం



కారు తాళం అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, దేశానికే ఆదర్శంగా దళితబంధు పథకం నిలుస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని అప్పారావుపేటలో 16 మంది లబ్ధిదారులకు దళితబంధు యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. దళితులు పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నమిలికొండలో రూ.8లక్షలు, శ్రీరాములపల్లెలో రూ.6లక్షలు, పూడూర్‌లో రూ.20లక్షలు, తిప్పాయిపల్లె, గౌరాపూర్, అప్పారావుపేట గ్రామ పంచాయతీ భవనాల కోసం రూ.20 లక్షల చొప్పున మొత్తంగా రూ.1.23 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పల్లెలు పచ్చదనంతో ఉండేందుకు హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీతతో పంటలకు సాగునీరు అందుతోందని పేర్కొన్నారు. ఎంపీపీ మేనేని స్వర్ణలత, జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేనేని రాజనర్సింహారావు, బండ రవీందర్‌రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్, సర్పంచులు మల్యాల అనిత, శ్రీనివాస్‌రెడ్డి, లత, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీలు సుజాత, సింధుజ పాల్గొన్నారు.

కేంద్రం నిధులను పక్కదారి పట్టిస్తున్నారు



మాట్లాడుతున్న సాంబారి ప్రభాకర్

మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర అందిస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని మొగిలిపేటలో నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గడపగడపకూ వెళ్లి కేంద్ర సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధులను వివరించాలని కోరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, శక్తి కేంద్రం ఇంచార్జీ చెపూరి రమేష్‌రెడ్డి, సహ ఇంచార్జీ నవీన్, బూత్ అధ్యక్షులు రొండ్ల నరేష్, పల్లికొండ శేఖర్, మర్రిపెల్లి సికిందర్‌గౌడ్, బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యాక్షులు జక్కని కుందన్, సభావత్ భూక్యానాయక్, చిలివేరి లక్ష్మీ, రమేష్, బొర్రగళ్ల రాజు, ఎల్ల రవి, గడ్డం మహేందర్, రుత్త నారాయణ, దువ్వాక గంగారాం, మరిపెల్లి పద్మ, కమల, సతీశ్, రవితేజ, క్రాంతి, రాజు పాల్గొన్నారు.

ఖరారైన పెగడపల్లి ఏఎంసీ పాలకవర్గం



నిర్మల



ఆంజనేయులు

పెగడపల్లి: పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఖరారైంది. ఈ మేరకు చైర్మన్‌గా లోక నిర్మల (మద్దులపల్లి), వైస్ చైర్మన్‌గా రాజు ఆంజనేయులు (రాములపల్లి)ని నియమిస్తూ వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా ఏడుమ్యాకల పద్మ (పెగడపల్లి), ఐటిక్యాల కిరణ్‌కుమార్ (కీచులాటపల్లి), పలుమారు విజయ్‌యాదవ్ (అయితిపల్లి), అజ్మీర భూమానాయక్ (మద్దులపల్లి), తడగొండ సాగర్ (అయితిపల్లి), చెట్ల శ్రీనివాస్ (వెంగళాయిపేట), మడిగల తిరుపతి (బతికపల్లి), వెల్మ సత్యనారాయణరెడ్డి (మద్దులపల్లి), ముదుగంటి గోపాల్‌రెడ్డి (ల్యాగలమర్రి), పన్నాటి లావణ్య (నందగిరి), ఈరి కనుకయ్య (కీచులాటపల్లి), నులిగొండ మోహన్ (లింగాపూర్)ను నియమించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మేరుగు శ్రీనివాస్, సర్పంచ్ పెగడపల్లి, ప్రకాశ్ జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి, రామచందర్ ధర్మపురి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మంత్రి ఈశ్వర్‌కు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా ప్రాంగణ పనులు అడ్డుకున్న రైతులు

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లి ఐకేపీ కేంద్రంలో క్రీడా ప్రాంగణం నిర్మాణ పనులకు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ తన సిబ్బందితో పనులు చేయించడాన్ని ఎంపీటీసీ భర్త లక్ష్మణ్, వార్డుసభ్యులు పురపాటి రాజిరెడ్డితో పాటు పలువురు రైతులు బుధవారం అడ్డుకున్నారు. క్రీడా ప్రాంగణం నిర్మాణానికి స్థానిక ఐకేపీ కేంద్రంలోని రైతు వేదిక పక్కన పంచాయతీ కార్మికులతో కార్యదర్శి పనులు చేయిస్తున్నాడు. విషయం తెలుసుకున్న నాయకులు, రైతులు తరలివచ్చి కార్యదర్శిని నిలదీశారు. తహసీల్దార్ దూలం మధుగౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఐకేపీ కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుతో వరిధాన్యం కొనుగోళ్లకు అంతరాయం ఏర్పడుతుందని రైతులు తహసీల్దార్‌తో పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దార్ సర్వేనంబర్ 95లోని అనువైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పురపాటి రాజిరెడ్డి, నాయకులు లక్ష్మణ్, బబ్లూ, కొండయ్య, నల్లయ్య, మల్లయ్య, పెద్దిరాజు పాల్గొన్నారు.

శాంతికుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కొడిమ్యాల: శాంతికుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని కోనాపూర్‌కు చెందిన శాంతికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ మేరకు వారి కుటుంబాన్ని సత్యం పరామర్శించారు. అనంతరం రూ.5వేలు అందజేశారు. మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, పులి రవీందర్‌గౌడ్, నర్సయ్య, సంతోష్, శ్రావణ్, వెంకీ, సోనూ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి

జగిత్యాలరూరల్: కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ నాయకుడు డాక్టర్ శైలేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. అనంతరం చల్‌గల్‌లో బీజేపీ నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల: ఇంటింటికీ ప్రభుత్వ పరంగా సాయం అందాలన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కష్టపడుతోందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం కోరుట్లలో ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మేళనంలో మూడు వార్డులకు చెందిన సుమారు వెయ్యి మంది లబ్ధిదారులు హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల సెగ్మెంట్‌లోనే 77వేల మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజల కష్టాలను గుర్తించి కొత్త కొత్త పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో అగ్రగామిగా ఉందన్నారు. సర్కార్ ఇస్తున్న రూ.3వేల పింఛన్‌తోనే మందబుద్ధి ఉన్న తన కొడుకును సాదుకుంటున్నా అని చిత్తారి లక్ష్మి పేర్కొంది. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కమిషనర్ ఆయాజ్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కౌన్సిలర్లు గంధం గంగాధర్, అన్వర్, పేర్ల సత్యం పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి

మల్లాపూర్: ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో ఆర్ఎంపీలు నిర్మించుకునే భవనానికి మొదటి విడతలో రూ.5లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి నరేందర్, గౌరవ అధ్యక్షుడు కాశీనాథ్, సభ్యులు కొంపెల్లి రాకేశ్, సతీశ్, రాంబాబు, సాయికుమార్, రాజేందర్, రఫీ, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరం



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ప్రవీణ్‌కుమార్

కోరుట్ల: వాహనాలకు లైసెన్స్ లేకుండా నడపడం నేరమని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని నంది చౌరస్తా వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్, నంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనదారులతో సమావేశం నిర్వహించి కౌన్సెలింగ్ నిర్వహించారు. సైబర్ నేరాలపై కూడా వివరించారు. కార్యక్రమంలో కోరుట్ల, కథలాపూర్ ఎస్సైలు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న శీలం వేణు

మెట్‌పల్లి: కేంద్రం మంజూరు చేస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బీజేపీ పట్టణ ఇన్‌చార్జి శీలం వేణు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 3వ వార్డులో బుధవారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో పనులు కేంద్రం ఇస్తున్న నిధులతోనే జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ అవినీతిరహిత పాలన అందిస్తోందని, రాష్ట్రంలో కూడా సుపరిపాలన కోసం వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్‌తో పాటు చెట్లపల్లి సుఖేందర్, పూదరి అరుణ, ఇల్లెందుల శ్రీనివాస్, కొండ్లెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో వారంకిత్రం ఈశ్వరమ్మ విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఆమె ఆదుకుంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఈశ్వరమ్మ కుమారులు అంజయ్య, హన్మండ్లను పరామర్శించారు. విద్యుత్ సంస్థ ఇచ్చే పరిహారంతో పాటు డబుల్‌బెడ్రూం ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్: యువత క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని రేచపల్లిలో రెండు రోజుల క్రితం గట్ల వినయ్(20) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా అతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరామర్శించారు. హైదరాబాద్‌లో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న అదే గ్రామానికి చెందిన తేజస్విని హాస్టల్‌లో ఫిట్స్‌తో మృతిచెందింది. ఈ రెండు కుటుంబాలను ఎమ్మెల్సీ పరామర్శించి ఆదుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఎండీ.ఇబ్రహీం, కొంద్ర రాంచంద్రారెడ్డి, మోత్కూరి ప్రసాద్, బేర మహేశ్, ఆసాది రాజం, పురుషోత్తం పాల్గొన్నారు.

అలరించిన ఫేర్‌వెల్ పార్టీ





నృత్యం చేస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు స్థానిక సీఎంఆర్ గార్డెన్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో రాజగంగారాం, కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ సకినాల రాజు, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకం

సారంగాపూర్: ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం బీర్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, వైస్‌ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, టీడబ్ల్యూజే ఐజేయూ జిల్లా నాయకులు ప్రదీప్, శోభన్ పాల్గొన్నారు.

✦ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

మేడిపెల్లి: భీమారం మండలం మోత్కురావుపేట్ గ్రామంలో వికాస్ గ్రామ సంఘం ద్వారా శ్రీనిధి లోన్ తీసుకున్న వెట్టి గంగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు లోన్‌కు చేసిన ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ.45వేల విలువ చెక్కును మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ రాజేశ్వరి, శారద, సునీత, రత్నాకర్ ఉన్నారు.

✦ఆర్థికసాయం అందజేత

పెగడపల్లి: మండలంలోని బతికపల్లికి చెందిన ఓ పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్ఆర్ ఫ్యాన్స్ సభ్యులు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన సుంకె సోనూ తండ్రి అంజయ్య ఇటీవల మృతి చెందాడు. సోనూకు వివాహం నిశ్చయ మైంది. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఆర్ఆర్ ఫ్యాన్స్ సభ్యులు రూ.5016 అందజేశారు.

✦రాష్ట్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెగడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, వెంకన్న కోరారు. మండలంలోని ల్యాగలమర్రిలో బీఆర్ఎస్ సమావేశం బుధవారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు అంజి, నాయకులు అంజయ్య, భాస్కర్‌రెడ్డి, రవి, లింగారెడ్డి, గోపాల్‌రెడ్డి, మహేశ్, సురేందర్‌రెడ్డి, గంగాధర్, నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, తిరుపతినాయక్, రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

✦వాహనాల తనిఖీ

సారంగాపూర్: సారంగాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం పోలీస్‌లు ఎస్సై మనోహర్‌రావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. కేవలం నంబర్ ప్లేట్ ఉండి దానిపై రిజిస్ట్రేషన్ నంబర్ లేకపోవడం, వాహనాలు చాలరోజుల కింద తీసుకుని నంబర్ రాయించకపోవడం, నంబర్ ప్లేట్‌పై సరిగ్గా అక్షరాలు కనిపించకుండా ఉండడం వంటి 17 వాహనాలను గుర్తించి వాటిపై ఫైన్ విధించారు.

✦ఆలయ హుండీ లెక్కింపు

రాయికల్: మండలంలోని కొత్తపేట రాజరాజేశ్వర నాగాలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఇందులో రూ.3,08,278 ఆదాయం, 5గ్రాముల 500 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం, కిలో 400 గ్రాముల మిశ్రమ వెండీ వచ్చినట్లు ఈవో విక్రమ్ వెల్లడించారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్, పాలకమండలి సభ్యులు రాజిరెడ్డి, రాంరెడ్డి, రాజేశం, ప్రతాప్‌రెడ్డి, రంజిత్, రాజం, కాశిరెడ్డి, రాజరెడ్డి, సర్పంచ్ బత్తిని రాజేశం, వెంకమ్మ, తిరుపతి, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦ఓట్ల కోసమే ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల: రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికే పథకాల లబ్ధిదారులతో సమ్మేళనం ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నాయకుడు కొమురెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత లోపించిందని విమర్శించారు.

క్లుప్తంగా

గంగమ్మతల్లికి బోనాలు



బోనాలతో మహిళలు

రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని చెర్లకొండాపూర్‌కు చెందిన మహిళలు బుధవారం గంగమ్మతల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం నాయకులు తోపారపు రవీందర్, దేవుని నారాయణ, పల్లికొండ రమేశ్, రాజశేఖర్, రమేశ్, రవి, నవీన్, ప్రసాద్, సురేశ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఎన్ఆర్ఐని అభినందిస్తున్న ఆలయ సభ్యులు

కొడిమ్యాల: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి కొడిమ్యాల గ్రామానికి చెందిన కువైట్ దేశంలో స్థిరపడిన ఎన్ఆర్ఐ మంచాల రాజు–మాధురి, కుమారులు శ్రీతన్ రాజ్, సాకేత్ మాతృశ్రీ రాజేశ్వరి కుటుంబం మంచాల దేవరాజం స్మారకార్థం రూ.2లక్షలు విరాళంగా అందజేశారు.

ఆలయంలో పూజలు



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్సీని సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. సర్పంచ్ చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, నాయకులు మహేందర్‌గౌడ్, సాగర్, హరీశ్ పాల్గొన్నారు.

వ్యాపార లావాదేవీలపై దృష్టిపెట్టాలి

జగిత్యాలరూరల్: మహిళా సంఘ సభ్యులు వ్యాపార లావాదేవీలపై దృష్టిపెట్టాలని సెర్ప్ ఏపీడీ సుధీర్ సూచించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన స్టేట్ టీ–లైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ మహిళా ఎంట్రప్రెన్యూర్ ప్రతినిధులు మండల సెర్ప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంపై త్వరలో విధి విధానాలు వివరాలు తెలపనున్నట్లు పేర్కొన్నారు. టీ–లైఫ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఫౌండర్ తాటిపత్రి దీపక్‌రెడ్డి, జిల్లా ఫౌండర్ పొన్నాల శిరీష, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు, మహాత్మాగాంధీ నేషనల్ ఫెలో నవ్య, ఏపీఎం గంగాధర్, సీసీలు రవీందర్, సాగర్, గంగారాం, సంతోష్ పాల్గొన్నారు.

కంటివెలుగు పథకాన్ని వినియోగించుకోవాలి

మల్లాపూర్: కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి వాహిని సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఒబులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు వైద్య శిబిరంపై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె అవగాహన కల్పించారు. సర్పంచ్ అలిశెట్టి రవి, ఉపసర్పంచ్ ఎర్ర నర్సు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు ఎర్ర రమేశ్ పాల్గొన్నారు.

ఊట్‌పెల్లి గ్రామంలో ప్రారంభం

కథలాపూర్: మండలంలోని ఊట్‌పెల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జెల స్వామి, ఉపసర్పంచ్ ఏజీబీ గణేశ్, కార్యదర్శి ఆనంద్, కంటి వైద్యుడు మైస శ్రీధర్, సూపర్‌వైజర్ భూషణ్, అంగన్‌వాడీ టీచర్ అనసూర్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ కార్నర్ సమావేశం



మాట్లాడుతున్న రామన్న

ధర్మపురి: మండలంలోని నేరెల్ల గ్రామంలో బుధవారం శక్తికేంద్రం ఇన్‌చార్జి కోల రామన్న ఆధ్వర్యంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్‌కార్నర్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గాజు మల్లేశం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల అధ్యక్షుడు సంగెపు గంగారాం, రాష్ట్ర నాయకుడు ఓరుగంటి చంద్రశేఖర్, నాయకులు పిల్లి శ్రీనివాస్, వైకుంఠం, పాల ఉమేశ్, వేముల రమేష్ పాల్గొన్నారు.